## గురుకుల పార్ట్ టైం ఉద్యోగాలకై అర్హత గల ఉపాధ్యాయులకు దరఖాస్తులకై ఆహ్వానం



**పోరుతెలంగాణ న్యూస్ మే 25, కరీంనగర్ ప్రతినిధి సాయినిమల్లేశం**

మానకొండూర్,: కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పార్ట్ టైం ఉద్యోగాలకై అర్హత గల ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఒఈ అలుగునూర్ (బాలికలు) సిఒఈ మానకొండూర్(బాలురు), సైనిక్ స్కూల్ రుక్మాపూర్ (బాలురు), జమ్మికుంట (బాలురు), చింతకుంట(బాలికలు), హుజురాబాద్ (బాలికలు) నొప్పదండి (బాలికలు) గురుకులాల్లో అధ్యాపక, ఉపాధ్యాయ, వ్యాయామ ఉపాధ్యాయ పార్ట్ టైం ఉద్యోగాలకు ఖాళీలు ఉన్నట్లు తెలుపుతూ అర్హత కలిగిన మహిళ / పురుష అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 27న సాయంత్రం 4గంటల లోపు దేవంపల్లి గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 28వ తేదీన ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ పీజీ, బీఈడీ ధృవపత్రాలతో ఇదే పాఠశాలకు హాజరైతే డేమోల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, బాలుర పాఠశాలలో పురుష అభ్యర్థులను, బాలికల పాఠశాలలో మహిళా అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయనున్నట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్మాదం

# అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ వేదికగా ఘనంగా ముగిసిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ

**పోరుతెలంగాణ న్యూస్ మే25, కరీంనగర్ ప్రతినిధ**

కరీంనగర్: ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని మరియు వారి పాత్ర విశిష్టమైనదని జిల్లా విద్యాధికారి శ్రీ సిహెచ్విఎస్ జనార్ధన రావు గారు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు, కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి గారు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి గారు మరియు ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర విడదీయలేదని మరియు అభివృద్ధికి నాంది అని కొనియాడుతూ ఉపాధ్యాయులు నేటి సమాజంలో వెలువడుతున్న పలు మార్పులకనుగుణంగా విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని మరియు నూతన పద్ధతులను అవలంబిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయులందరూ ఉత్తమమైన వారని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న పలు అనుభవాలను %ఙ%



విషయాలను వృత్తిలో సక్రమంగా అమలు పరచడమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు జిల్లా పరిపాలనాధికారి గౌరవనీయులు శ్రీమతి పామెల సత్పత్తి ఐఏఎస్ గారి ప్రత్యేక చొరవతో మరియు రాష్ట్ర విద్యాశాఖ వారి సమన్వయంతో మన కరీంనగర్ జిల్లాలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నదని ఇది చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు అదే విధంగా మొదటి దశకు మరియు రెండో దశకు అన్ని రకాలుగా సౌకర్యాలను కల్పించి ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సమాజ సేవ చేయడం వలన ఎంతో తృప్తినిస్తుందని మరియు సమాజానికి ఏదో రకమైన సేవ చేయాలన్న తపనతో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు కార్యక్రమాలలో భాగంగా మీ అందరికీ అవకాశాన్ని కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలుపుతూ అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన తను సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానని చెప్పారు ఉపాధ్యాయులు సమాజంలో ఉత్తమంగా వ్యవహరించడమే కాకుండా విద్యార్థుల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసే యంత్రాలని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించినందుకు గాను నరేందర్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు %ఙ% అత్యుత్తమ ప్రతిభ తో ఉత్తమంగా వ్యవహరించిన పలు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పలు మండలాల విద్యాధికారులు, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యతనివ్వాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**పోరుతెలంగాణ న్యూస్ మే 25, కరీంనగర్ ప్రతినిధి కరీంనగర్:**



రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, ఈ సాగులో ఆయిల్ ఫామ్ కు ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై "బంగారు రైతు" అవగాహన కార్యక్రమాన్ని కరీంనగర్ లోని కె.ఎస్.ఎల్ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడుతూ కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు దృష్టి సారించాలని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫాం సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని అన్నారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం నాలుగు సంవత్సరాలకు గాను ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎకరానికి 22,500 రూపాయల సబ్సిడీని బిందు సేద్యం కోసం సబ్సిడీ అందిస్తోందని వివరించారు. జిల్లాలో కేవలం 320 మంది రైతులు మాత్రమే 1200 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారని అన్నారు. ఈ సాగు విస్తీర్ణాన్ని ఈ ఏడాది 3000 ఎకరాల వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులు లాభాలను అర్జించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా సంస్థ సీఈవో సిద్ధాంత్ లోహియా, ప్రతీక్ పట్నాయక్ పాల్గొన్నారు.

## సీతయానం - సీతను ఓ సాధకురాలిగా చూపించే ఆధ్యాత్మిక ప్రయాణం!

**పోరు తెలంగాణ:ఇన్చార్జి దుర్గ భవాని**



డా. నీలిమ గారి ప్రత్యేక జూమ్ క్లాస్‌లో, అమెరికా రచయిత డీనా మెర్రియమ్ "సీతయానం" పుస్తకం ఆధారంగా సీత పాత్రను కొత్త కోణంలో పరిచయం చేస్తున్నారు. సీతను కేవలం ఓ దయామయురాలిగా కాకుండా, ధైర్యవంతమైన సాధకురాలిగా, తాత్వికంగా ఎదిగిన మహిళగా చూడటానికి ఈ కార్యక్రమం మార్గదర్శకం. రామాయణాన్ని మహిళా దృష్టికోణంతో, మనలోని లోతైన ఆధ్యాత్మిక కోణాలను వెలికితీసే ఈ ప్రయాణంలో మీరు కూడా భాగస్వాములు కావాలని ఆహ్వానిస్తున్నాం!

## బైక్‌ను ఢీకొట్టిన లారీ .. ఒకరు మృతి

**వరంగల్ జిల్లా:-**

నల్లబెల్లిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన బూస కుమార్ (35) పెండ్లి రాజులు శనివారం బైక్‌పై నల్లబెల్లి మండలంలోని వల్లనరసయ్యపల్లి గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో వల్లే నరసయ్య పల్లి క్రాస్ వద్ద వీరి బైక్‌ను వెనుక నుండి లారీ ఢీ కొట్టింది. దీంతో కుమార్ స్పాట్ లోనే చనిపోగా.. రాజుకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇన్చార్జి ఎంపీడీవో

**పోరు తెలంగాణ:ఇన్చార్జి దుర్గ భవాని**



లంచం తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన కాంట్రాక్ట్ పనికి సంబంధించిన చెక్కును ఇచ్చేందుకు లంచం తీసుకుంటూ మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ ఇంచార్జ్ ఎంపీడీవో శుక్రవారం ఏసీబీ కి పట్టుబడ్డారు. మెదక్ రేంజ్ ఏ సీబీ డిఎస్పీ సుదర్శన్ తెల్పిన వివరాల ప్రకారం పెద్ద శంకరంపేట్ మండల కేంద్రం లో కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు చేపడుతున్నాడు. అభివృద్ధి చేపట్టిన పని విలువ మొత్తం రూ.2.92 లక్షలు కాగా మేజర్ మెంట్ జరిగిన రూ.1.95.747 లక్షల చెక్ కాంట్రాక్టర్ కు రావాల్సి ఉండగా,ఈమొత్తానికి సంబంధించిన చెక్ ను సదరు కాంట్రాక్టర్ కు ఇంచార్జ్ ఎంపీడీవో ఇవ్వాల్సి ఉంది. అట్టి చెక్ ను ఇష్యు చేయడానికి స్థానిక ఇన్చార్జ్ ఎంపీడీవో విఠల్ రెడ్డి కాంట్రాక్టర్ ను ఈ నెల 20 వ తేదీన మొదట రూ. 20 వేలను డిమాండ్ చేశాడని తెలిపారు. ఆ తర్వాత రెండవ సారి రూ.15 వేలను ఇవ్వాలని డిమాండ్ చేశాడని చెప్పారు. లంచం కోసం తనను వేధించడాన్ని భరించలేక బాధిత కాంట్రాక్టర్ ఈ నెల 20 వ తేదీన ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో వల పన్నిన మెదక్ రెంజ్ ఏసీబీ అధికారులు పథకం ప్రకారం శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో రూ.15 వేలును లంచంగా తీసుకుంటున్న ఇన్చార్జి ఎంపీడీవోను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. పట్టుకున్న డబ్బును కోర్టులో జమ చేస్తామని తెలిపారు. లంచం అడిగిన వారిని పట్టించేందుకు అవినీతి నిరోధానికి గాను 1064 టోల్ ఫ్రీ కి కాల్ చేయవచ్చని డిఎస్పీ చెప్పారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, టీమ్ పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కేంద్రంలో పెచ్చులు ఊడిన కేసీఆర్ కాలనీలోని డబుల్ బెడ్రూంలు ,



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)**

బాల్కొండ మండలంలోని కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లో చిన్నపాటి వర్షానికి పెచ్చులు ఊడి రావడంతో కాలనీ లోని మోహన్ కూతురు ప్రీతిక ఏడు సంవత్సరాలు తృటిలో ప్రమాదం తప్పి స్వల్ప గాయాలతో బయటపడింది ,రెండు సంవత్సరాలు గడవక ముందే ఇలా జరగడం చాలా బాధాకరమని కాలనీ వాసులు భయాందోళనలో ఉన్నారని పలువురు హర్షం వ్యక్తం చేశారు,

## వ్యవసాయ బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గోపరపల్లి గ్రామానికి చెందిన గుంపుల కొమురమ్మ కొద్దిరోజులుగా దీర్ఘకాలికంగా షుగర్ వ్యాధితో బాధపడుతూ పిట్స వ్యాధి రావడంతో పక్షవాతం తో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటికి సమీపంలో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలి కుమారుడైన గుంపుల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి దీకొండ రమేష్ తెలిపినారు

## ప్రమాదాలు జరగకుండా రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసు సిబ్బంది.

**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రజలు.**



చెన్నూరు,మంచిర్యాల రహదారిపై జోడు వాగు వద్ద ఏర్పడిన గుంతలను భీమారం పోలీసులు స్థానికుల సహాయంతో పూడ్చారు . ఈ సందర్భంగా ఎస్సై కె. శ్వేత మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా జోడు వాగు వద్ద గుంతలు పడి కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్నారని, కావున స్థానికుల సహాయంతో అట్టి గుంతలను పూడ్చడం జరిగింది అని అన్నారు. పోలీస్ వారికి సహకరించిన యువత కి, స్థానికులకు ధన్యవాదములు తెలియజేశారు.

## డబుల్ సిసి రోడ్డు, సెంట్రల్ లైటింగ్ మంజూరు

**-రోడ్డును పరిశీలించిన మాజీ ఎంపీపీ గోపగాను సారయ్య గౌడ్**



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ కమన్ నుండి సమ్మక్క గద్దెల మీదుగా పోచంపల్లి వరకు డబుల్ సిసి రోడ్డు , సెంట్రల్ లైటింగ్ కొరకు ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాలతో ఈరోజు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ రోడ్డు పరిశీలించి రోడ్డు కొలతలను నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం ఏఈ జగదీశ్వర్ చలిగంటి రాంచెంద్రం ఏ ఎం సి డైరెక్టర్ రాంచెంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఎన్ హెచ్ ఆర్ సి ఆత్మీయ సమ్మేళనం




**మే 24,కరీంనగర్ ప్రతినిధి ( పోరు తెలంగాణా ):**

వేములవాడ లోని స్థానిక హరిమల ఫంక్షన్ హాల్ లో రాజన్న సిరిసిల్ల జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఎన్ హెచ్ ఆర్ సి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని సంస్థ యొక్క విధి విధానాలు, లక్ష్యాలు సభ్యులకి వివరించడం జరిగింది. ఈ సమావేశం లో ఎన్ హెచ్ ఆర్ సి, స్టేట్ సెక్రటరీ మహిపాల్, జిల్లా జనరల్ సెక్రటరీ అనీల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, స్టేట్ ఈసీ మెంబెర్స్, ప్రవీణ్, రాంచందర్ రావు, సత్యనారాయణ రెడ్డి,వివిధ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

ఆదివారం 25 మే 2025

## రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఈ వృత్యంతర శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి.

**- రాష్ట్ర పరిశీలకులు సైట్(ఎస్ఐఈటి) డైరెక్టర్ విజయలక్ష్మి.**

**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ,మే 24(పోరు తెలంగాణ):**

పాల్వంచ పట్టణ పరిధిలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొమ్ముగూడెం లో శనివారం నాడు జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా, జూన్ 12 నుంచి మొదలవుతున్న నూతన విద్యా సంవత్సరంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని కూడా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, విద్యార్థుల కోసం నిరంతరం సబ్జెక్టు పట్ల అవగాహనను పెంపొందించుకోవలసిన బాధ్యత ఉంటుందని అన్నారు. ఈ శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉపాధ్యాయుల ద్వారా వినడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇవ్వబోతున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ ను పరిశీలించేందుకు పాల్వంచ లోని నెహ్రూ నగర్ నందు నిర్వహిస్తున్న స్టిచ్చింగ్ సెంటర్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా టైలర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ, జూన్ 12 నాటికి ఒక జత యూనిఫామ్ ను సిద్ధం చేసి విద్యార్థులకు ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని టైలర్లకు సూచించారు.



## బాల్కొండ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీ పీ సీ సీ అధ్యక్షుడి జన్మదినం ,




**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)**

బాల్కొండ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీ పీ సీ సీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవింద్ వేల్పూర్ మార్కెట్ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్ మైనార్టీ అధ్యక్షుడు జావిద్ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్ ప్రవీణ్ గౌడ్, తౌటు గంగాధర్ గంగ మల్లు సట్ల ప్రవీణ్ బద్రి విద్యాసాగర్ తేజ బిట్టు రాము మజార్ కుందార శ్రీనివాస్ రియాజ్ వహాబ్ నవీన్ చాట్ల నరేష్ జలాల్పూర్ నర్సారెడ్డి గోపు ఉషన్న తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



**పోరు తెలంగాణ: (ప్రతినిధి -చాట్ల జితేంద్ర,వేల్పూర్)**

వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, సహకార సంఘం డైరెక్టర్ రాజేందర్,బీసీ సెల్ మండల ప్రెసిడెంట్ రమణ,ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ రాము,సీనియర్ నాయకులు రాజేశ్వర్, ఇంద్ర గౌడ్,మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళల భద్రతయే..మా మొదటి ప్రాధాన్యత.

**నిర్మల్ / మే 24 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి.**



విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా ఫిర్యాదు చేయండి. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాలతో శనివారం రోజు నారాయణ స్కూల్ లో పోక్సో చట్టాల మీద , చైల్డ్ మ్యారేజ్, జువెనైల్ చట్టాలమీద గంజా గస్తి ప్రోగ్రామ్ మీద గవర్మెంట్ టీచర్స్ కి అవగాహన కల్పించి , వాళ్ళు పిల్లలకు అవగాహన కల్పించే విధంగా షి టీం ఎస్ఐ బిట్ల పెర్సిస్ అవగాహన కల్పించడం జరిగింది. నిర్మల్ లో గంజా పూర్తిగా రూపుమపడానికి ప్రతి ఒక్క టీచర్ తమవంతు సహకారం చేస్తూ సమాచారం ఉన్న లేదా తమ వద్ద చదువుకునే పిల్లల నడవిడక అనుమానాస్పదంగా ఉంటే వెంటనే 8712659599 అనే నంబర్ కి సమాచారం అందించగలరని అని తెల్పినారు. మహిళలు వేధింపులకు గురైనట్లు అయితే షీ టీమ్ నెంబర్ 8712659550 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు. మహిళల,విద్యార్థినిల భద్రతకు సంబంధించి ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, మహిళ భద్రతయే పోలీస్ శాఖ మొదటి ప్రాధాన్యత అని, విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకి దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోనెటట్లు ప్రోత్సాహించమని జిల్లా షీ టీం ఇంచార్జ్ అధికారి ఎస్ఐ పెర్సిస్ ఈ రోజు నిర్మల్ పట్టణం లోని నారాయణ స్కూల్ లో షీ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మహిళ రక్షణ, షీ టీమ్స్,ఈవ్ టీజింగ్ ,పొక్సో ,సైబర్ క్రైమ్స్, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెర్సిస్ ఎస్ఐ, షి టీం సిబ్బంది, గవర్నమెంట్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సుమారు 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫలప్రదంగా ముగిసిన ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ,



**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)**

బాల్కొండ మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ముగియడం జరిగిందని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు,ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారాహౌఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడానికి సమర్థవంతంగా ఉపయోగించడం, కొత్త బోధనా పద్ధతులను ఆవిష్కరిస్తూ పిల్లల మానసిక వికాసాన్ని పెంపొందిస్తూ తరగతులు నిర్వహించేలా పలు రకాల పద్ధతులను రిసోర్స్ పర్సన్స్ వివరించడం జరిగిందని.హౌఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి మరియు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచడానికి దోహదపడుతాయన్నారు. ఉత్తమ శిక్షకుడిగా అభిమన్యు జలాల్పూర్ , రిసోర్స్ పర్సన్స్ గా బోయెడ నరసయ్య లు ఎంపికయ్యారని తెలిపారు , అనంతరం రిసోర్స్ పర్సన్లను సన్మానించారు ,ఈ కార్యక్రమంలో పబ్బ శంకర్, రాస రవి, నటరాజ్, ఎస్ రాజేష్, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు,

## నాంపల్లి మండలంలో విజయవంతంగా ముగిసిన ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ




**పోరు తెలంగాణ/ నాంపల్లి:-**

నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఐదు రోజులు ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కోర్స్ డైరెక్టర్ మరియు మండల విద్యాధికారి మల్లికార్జునరావు శనివారం ముగింపు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంతోపాటు మెళుకువలతో కూడిన బోధన విద్యార్థులకు అందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వచ్చే నెల ప్రారంభమై బడిబాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతంగా నిర్వహించాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని అన్నారు కార్యక్రమంలో ఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం..

**పోరు తెలంగాణ: (ప్రతినిధి- చాట్ల జితేంద్ర, వేల్పూర్)**



నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని ప్రజా భవన్ వేదికలో శనివారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మరియు వ్యవసాయ పాలిటెక్నిక్, రుద్రూర్ శాస్త్రవేత్తలుహౌహౌరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. డా. బి మంజు భార్గవి. శాస్త్రవేత్త, సేద్య విభాగం విభాగం,ప్రాంతీయ వరి పరిశోధన స్థానం మరియు వ్యవసాయ పాలిటెక్నిక్, రుద్రూర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడండి, సాగు ఖర్చు తగ్గించండి. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి,నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి.

రసీదులను భద్రపరచండి, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి.సాగు నీటిని ఆదా చేయండి,భావితరాలకు అందించండి. పంట మార్పిడి పాటించండి,సుస్థిర ఆదాయాన్ని పొందండి. చెట్లను పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి. యూరియా మరియు ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు మరియు పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతాయని సూచించారు. వేసవిలో పంట కోత అనంతరం లోతు దుక్కులు చేసుకున్నట్లయితే తెగుళ్ళు,పురుగుల ఉధృతి తగ్గడమే కాకుండా నేల నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుందని సూచించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యత, లాభాలు మరియు వివిధ పంటల్లో విత్తన శుద్ధి చేసుకునే విధానాలు గురించి వివరించారు. శ్రీ దుర్గారాణి శాస్త్రవేత్తహౌప్రస్తుతం నెలకొంటున్న వాతావరణ మార్పులను వివరిస్తూ పంట మార్పిడి సరైన ప్రణాళికతో చేస్తే రైతుకు ఎక్కువ దిగుబడి, తక్కువ ఖర్చు మరియు భూమికి దీర్ఘకాలిక ఆరోగ్యం కలుగుతుందని,వర్షపు నీటిని కుంటల్లో నిల్వ చేయడం ద్వారా పొలానికి అవసరమైన సమయంలో నీరు అందించవచ్చు,వానాకాలం పంట సాగు తరువాత యాసంగి లేదా వేసవి పంటలకు నీరు అందించడం సులబమవుతుందని వివరించారు. చెట్లు నాటడం మన జీవన వ్యవస్థకు అత్యంత అవసరమైన పని,ఇది కేవలం పర్యావరణ పరిరక్షణకే కాదు, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించడానికీ కీలకమ్మైన చర్య అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడగల్ రైతులు తమ సమస్యలను తెలుపుతూ వారికి వరి దుబ్బులను కాల్చకుండా కలియదున్నే పద్ధతులు, వివిధ పురుగులు మరియు తెగులు యాజమాన్య, పచ్చి రొట్టె పంటలు గురించి అడిగి తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు. హౌహౌహౌహౌ మండల వ్యవసాయ అధికారి శృతి రైతులకు పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత తెలిపారు. పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువులను వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి,శాస్త్రవేత్తలు డా. మంజు భార్గవి, దుర్గారాణి,మండల వ్యవసాయ అధికారిహౌ ఎస్. శృతి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్. సాయి రామ్ రాజు, ప్రశాంత్, షబ్బీర్, స్నేహ శ్రీ ,పశువైద్యుడు డాక్టర్ కె. సంతోష్ రెడ్డి, మరియు డైరెక్టర్ బొంబాయి గంగాధర్హౌ, పడగల్ రైతులు రాజముత్యం, జాన్, చిన్నారెడ్డి, వసంతరావు, రాజేష్ ,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**-సహజంగా తయారైనటువంటి ఎరువులను వాడి పంట పండించాలి**



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలోఏర్పాటు చేసి రైతులను ఉద్దేశించి శాస్త్రవేత్తలు శ్రీధర్ సిద్ధి, మధుకర్ రావు మాట్లాడుతూ ఈ గ్రామంలో పలు రకాల పంటలు పండించే రైతులు అధిక మొత్తంలో ఉన్నందుకు ఈ గ్రామాన్ని ఎంచుకోవడం జరిగింది...! ముఖ్యంగా ఈ గ్రామంలో మిర్చి మొక్కజొన్న వరి కూరగాయలు పత్తి గాని మన ఫస్ట్ సంపాదకు సంబంధించిన పశువులను ప్రతి ఇంటికి ఇంట్లో కూడా పశువులను పెంచుకోవడం ఇక్కడ జరుగుతుంది కనుక ఈ గ్రామాన్ని ఉద్దేశించి ఈయొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము రైతులు అధిక మొత్తంలో రసాయన ఎరులు గాని రసాయన మందులు గాని వాడకుండా సేంద్రీయం అంటే సహజంగా తయారైనటువంటి ఎరువులను వాడి పంట పండించాలని ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహించినాము. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ శ్రీనాథ్, శాస్త్రవేత్తలు శ్రీధర్ సిద్ధి, ఏవో నాగార్జున,మధుకర్ రావు శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఏ ఎం సి చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల గ్రామం మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో ఓదెల లో లేబర్ కార్డు ఉన్నవారికి ఉచిత వైద్య పరీక్షలు




**పోరు తెలంగాణ వదిన ప్రతినిధి రవీంద్ర చారి**

పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సి ఎస్ సి సెంటర్ ద్వారా టెక్నీషియన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లేబర్ కార్డు ఉన్న వారందరికీ బీపీ షుగర్ థైరైడ్ , కొలెస్ట్రా, క్యాన్సర్, హెచ్ఐవి, కిడ్నీ, ఇతరత్రా 50 పైగా వైద్య పరీక్షలు 1 15 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినారు లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ తో మన ఇండియన్ ఆర్మీ శక్తి ఏంటో ప్రపంచమంతా తెలిసింది.

**పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-**

మన దేశ రక్షణ కోసం తమ ప్రాణాల్ని తృణప్రాయంగా తీసుకున్న సైనికుల ధైర్యాన్ని సాల్యూట్ చేస్తూ, పెద్దపల్లి పట్టణంలో జరిగిన తిరంగా యాత్రలో పాల్గొన బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూమన దేశం జోలికి వస్తే ఏం జరుగుతుందో 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసేలా చేశాం. పాక్ లోని ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేశాం. మనపై దాడికి ప్రయత్నించిన శత్రుసేనను తిప్పికొట్టాం. వాళ్ల సైనిక, వాయు స్థావరాలను దెబ్బకొట్టాం. ఈ ఘనత నిస్సందేహంగా మన సైనికులదే. మన దేశ శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటిన సైనికులు, త్రివిధ దళాలకు సంఘీభావంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు అమోఘం. స్వచ్ఛందంగా పాల్గొంటున్న వేలాది మంది ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ విజయంతో భారతదేశ శక్తిని ప్రపంచం మొత్తానికి చూపించామన్న గర్వం మనందరిలో ఉంది. **జై జవాన్, జై భారత్!**




## మొహాల గ్రామంలో చలో బోరిగాం పోస్టర్ల విడుదల

**నిర్మల్ / లోకేశ్వరం ) మే 24 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి.**



మండలంలోని మొహాల గ్రామంలో శనివారం రోజు చలో బోరిగం పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 30న చలో బోరిగాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్మల్ జిల్లాలోని ప్రతి గ్రామము నుండి అధిక సంఖ్యలో వచ్చి చలో బోరిగాం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మొహాల గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బోరిగాం అంబేద్కర్ సంఘానికి అన్ని గ్రామాలు మద్దతునిస్తూ చలో బోరిగాం విజయవంతం చేద్దామని నినాదాలు చేశారు.

Published, Editor, Owned by : KONDA PRAVEEN KUMAR, Printed at Vasu Offset Printers, Gangareddy Road, Town & Mdl, District : Mah504208 (T.S.) Published at H.No. 5-126, Beet Bazar, Laxettipet Town & mdl, District : Mancherial 504215 (T.S.). Editor : Konda Praveen

